www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 5 జూన్ 2024 8 పేజీలు



వైఎస్ఆర్



అన్నమయ్య



కూటమిదే హవా

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి హవా కొనసాగింది. మంగళవారం కడప నగర శివారులోని మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ ఉర్దూ పాలిటెక్నికల్ కళాశాల, అన్నమయ్య జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల కౌంటింగ్ నిర్వహించింది. ఇందులో కడప, అన్నమయ్య జిల్లా పరిధిలోని 13 అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. మిగిలిన నాలుగు స్థానాలు సహా కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాల్ని వైసిపి దక్కించుకోవడం స్వల్ప ఉపశమనాన్ని కలిగించింది. వైసిపి, కూటమి, ఇండియా కూటమి మధ్య హెూరాహెూరీగా సాగిన ఎన్నికల యుద్ధం ఒన్‌సైడ్ వార్‌గా ముగియడం విస్మయాన్ని కలిగించింది. 30 ఏళ్ల నిరీక్షణ అనంతరం టిడిపికి ఆరిం టికి మించిన స్థానా ల్ని దక్కించుకోవడంతో టిడిపి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండడం గమనార్హం.

కడప, అన్నమయ్యలో తొమ్మిది స్థానాలు కూటమి కైవసం

కడప పార్లమెంట్‌లో వైసిపికి 65,490 ఓట్ల మెజార్టీ

రాజంపేట పార్లమెంట్‌లో వైసిపికి 81,818 ఓట్ల మెజార్టీ

కడప పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి క్రాస్ ఓటింగ్

కడపలో పులివెందుల, బద్వేల్, అన్నమయ్యలో రాజంపేట, తంబళ్లపల్లి, స్థానాలకు వైసిపి పరిమితం

టిడిపి శ్రేణుల్లో మిన్నంటిన సంబరాలు

వార్త2లో

ఓడిన ఎంపీ అభ్యర్థులు



వై.ఎస్.షర్మిల (కాంగ్రెస్)
కడప
1,35,731 (పోలైన ఓట్లు)



కిరణ్‌కుమార్‌రెడ్డి (బిజెపి)
రాజంపేట
5,56,507 (పోలైన ఓట్లు)

గెలుపొందిన ఎంపీ అభ్యర్థులు



వైఎస్.అవినాష్‌రెడ్డి (వైసిపి)
కడప
65,490 మెజార్టీ



పి.మిథున్‌రెడ్డి (వైసిపి)
రాజంపేట
81,818 మెజార్టీ

గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థులు



వై.ఎస్.జగన్
(వైసిపి)
పులివెందుల
61,687
మెజార్టీ



డాక్టర్ సుధా
(వైసిపి)
బద్వేల్
18,567
మెజార్టీ



ఆర్.మాధవి
(టిడిపి)
కడప
18,860
మెజార్టీ



ఎన్.వరదరాజులరెడ్డి
(టిడిపి)
ప్రొద్దుటూరు
22,744
మెజార్టీ



పుత్తా చైతన్యరెడ్డి
(టిడిపి)
కమలాపురం
25,357
మెజార్టీ



పుట్టా సుధాకర్‌యాదవ్
(టిడిపి)
మైదుకూరు
20,950
మెజార్టీ



ఆదినారాయణరెడ్డి
(బిజెపి)
జమ్మలమడుగు
17,191
మెజార్టీ



ఎ.అమర్‌నాథరెడ్డి
(వైసిపి)
రాజంపేట
7,016
మెజార్టీ



ద్వారకనాథరెడ్డి
(వైసిపి)
తంబళ్లపల్లె
14,103
మెజార్టీ



రామ్‌ప్రసాద్‌రెడ్డి
(టిడిపి)
రాయచోటి
1,355
మెజార్టీ



షాజహాన్‌బాషా
(టిడిపి)
మదనపల్లె
4,119
మెజార్టీ



ఎన్.కిశోర్‌కుమార్‌రెడ్డి
(టిడిపి)
పీలేరు
23,638
మెజార్టీ



అరవ శ్రీధర్
(జనసేన)
రైల్వేకోడూరు
10,699
మెజార్టీ



కలికిరి : సంబరాలు చేసుకుంటున్న టిడిపి, జనసేన అభిమానులు

కూటమిదే హవా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో కూటమి తిరుగులేని విజయాలతో దూసుకెళ్లింది. కడప జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలైన కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు స్థానాల్ని భారీ మెజార్టీలతో కైవసం చేసుకుంది. కడప అసెంబ్లీ నియో జకవర్గ అభ్యర్థి ఆర్.మాధవి 18,860 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించింది. 1,85,136 పోల్‌కాగా టిడిపి 90,968 ఓట్లు, వైసిపి అభ్యర్థియైన డిప్యూటీ సిఎం ఎస్‌బి అంజాద్‌బాషాకు 72,128 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఆప్జల్‌ఖాన్‌కు 13.23 శాతం చొప్పున 24,500 ఓట్లు పోలయ్యాయి. డిప్యూటీ సిఎం ఓటమికి కాంగ్రెస్ అభ్యర్థికి పోలైన ఓట్లే ప్రధాన పాత్ర పోషించడం గమనించాలి. నాలుగు దఫాలుగా అందని కమలాపురం అసెంబ్లీ స్థానాన్ని టిడిపి దక్కించుకుంది. టిడిపి అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి 25,357 ఓట్లు మెజార్టీతో గెలుపొందడం గమనార్హం. టిడిపికి 95,207 ఓట్లు, వైసిపి అభ్యర్థి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనమామ పి.రవీంద్రనాథరెడ్డికి 69,850 ఓట్లు, బిఎస్‌పికి చెందిన చిన్నారి గండ్ల బాలచెన్నయ్యకు 2,261 ఓట్లు పోలయ్యాయి. ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి వరదరాజులరెడ్డికి 22,744 ఓట్ల మెజార్టీ సాధించారు. టిడిపికి 1,06,712 ఓట్లు, వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి 83,968 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి షేక్ పూల మహ్మద్‌నజీర్‌కు 6,016 ఓట్లు దక్కడం విశేషం. మైదుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి 20,950 ఓట్ల మెజార్టీ లభించింది. టిడిపికి 96,181, వైసిపి అభ్యర్థి రఘురామిరెడ్డి 75,231 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములుకు 4,579 ఓట్లు లభించాయి. వీరితోపాటు జమ్మలమడుగులో బిజెపి ఆభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి 17,191 ఓట్ల మెజార్టీ సాధించారు. కూటమి అభ్యర్థి తరుపున పోటీ చేసిన బిజెపి అభ్యర్థికి 1,09,640, వైసిపి అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డికి 92,449 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డికి 4,222 ఓట్లు లభించడం గమనార్హం. పులివెందుల అసెంబ్లీలో 1,77,580 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 61,687 ఓట్ల మెజార్టీ లభించింది. వైసిపికి 1,16,315 ఓట్లు, టిడిపి అభ్యర్థి బి.టెక్ రవికి 54,628 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డికి 10,083 ఓట్లు లభించడం గమనార్హం. ఈలెక్కన పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల మెజార్టీ 91 వేలతో పోలిస్తే గణనీయంగా మెజార్టీ తగ్గిపోవడం గమనార్హం. రిజర్వ్డ్ నియోజకవర్గమైన బద్వేల్‌లో 1,74,880 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధకు



రామసముద్రం : సంబరాలు చేసుకుంటున్న కూటమి అభిమానులు

90,410 ఓట్లు, కూటమి తరుపున బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన రోశన్నకు 71,843 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఎన్‌డి విజయజ్యోతికి 7,366 ఓట్లు పోల్ కావడం గమనార్హం. సుధాకు 18,567 మెజార్టీ వచ్చింది.

అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు, రాయచోటి, మదనపల్లి, పీలేరు స్థానాన్ని కైవసం చేసుకుంది. అధికార వైసిపి రాజంపేట పార్లమెంట్ సహా రాజంపేట, తంబళ్లపల్లి స్థానాల్ని కైవసం చేసుకుంది. రాయచోటిలో వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డికి 93,430 ఓట్లు లభించగా, టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి 95,925 ఓట్లు, కాంగ్రెస్ షేక్ అల్లాబకష్‌కు 5,571 ఓట్లు లభించాయి. రాంప్రసాద్‌రెడ్డి 1355 ఓట్లతో విజయం సాధించారు. పీలేరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి 1,03,136 ఓట్లు, వైసిపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి 79,498 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి సోమశేఖర్‌రెడ్డికి 3,367 ఓట్లు లభించాయి. టిడిపి అభ్యర్థి 23,638 ఓట్లు మెజార్టీ లభించింది. తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డికి 80,033 ఓట్లు, వైసిపి అభ్యర్థి ద్వారకనాథరెడ్డికి 94,136, కాంగ్రెస్ అభ్యర్థి 3431 ఓట్లు లభించాయి. వైసిపి అభ్యర్థి 14,103 ఓట్లు మెజార్టీ సాధించడం గమనార్హం. రైల్వేకోడూరు వైసిపి అభ్యర్థి శ్రీనివాసులకు 67,002 ఓట్లు, కూటమి తరుపున పోటీ చేసిన జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌కు 77,701 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి గోశాల దేవికి 2113 ఓట్లు లభించాయి. జన సేన అభ్యర్థికి 10,699 మెజార్టీ వచ్చింది. మదనపల్లి అసెంబ్లీలో వైసిపి అభ్యర్థి నిస్సార్‌అహ్మద్‌కు 91,136 ఓట్లు, టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషాకు 95,745 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పవన్ కుమార్‌రెడ్డికి 5,940 ఓట్లు లభించాయి. టిడిపి అభ్యర్థికి 4,119 ఓట్ల మెజార్టీ లభించింది. రాజంపేట అసెంబ్లీలో 1,84,562 ఓట్లలో వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర నాథరెడ్డికి 92,609 ఓట్లు, టిడిపి అభ్యర్థి బాలసుబ్రమణ్యానికి 85,593 ఓట్లు రాగా, ఆకేపాటి 7106 ఓట్ల మెజార్టీ లభించింది.

పార్లమెంట్‌కు తగ్గిన మెజార్టీలు!

కడప పార్లమెంట్ స్థానాన్ని వైసిపి దక్కించుకుంది. 12,97,362 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి 5,97,101 ఓట్లు, టిడిపి అభ్యర్థి భూపేష్‌రెడ్డికి 5,31,611 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 1,35,731 ఓట్లు లభించాయి. వైసిపి అభ్యర్థి 65,490 ఓట్లు ఆధిక్యత లభించింది. బద్వేల్ అసెంబ్లీ పరిధిలో 1,72,015 ఓట్లను లెక్కించగా వైసిపి అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి 91,211 ఓట్లు, టిడిపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి 62,342 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలకు 10,552 ఓట్లు దక్కడం గమనార్హం. కడప అసెంబ్లీ స్థానంలో 1,82,400 ఓట్లు పోలయ్యాయి. టిడిపి అభ్యర్థికి 65,627 ఓట్లు, వైసిపి అభ్యర్థికి 61,418 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 51,563 ఓట్లు లభించాయి. పులివెందుల అసెంబ్లీలో 1,85,724 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థికి 1,07,426 ఓట్లు, టిడిపి అభ్యర్థికి 47,473 ఓట్లు, కాంగ్రెస్‌కు 25,861 ఓట్లు లభించాయి. కమలాపురం అసెంబ్లీలో 1,70,912 ఓట్లు పోలయ్యాయి. టిడిపి అభ్యర్థికి 79,750 ఓట్లు, వైసిపి అభ్యర్థికి 75,232 ఓట్లు, కాంగ్రెస్‌కు 12,080 ఓట్లు లభించాయి. జమ్మలమడుగులో 2,10,431 ఓట్లు పోలయ్యాయి. టిడిపికి 1.02,318 ఓట్లు, వైసిపికి 96,996 ఓట్లు, కాంగ్రెస్‌కు 6,078 ఓట్లు లభించాయి. ప్రొద్దుటూరు అసెంబ్లీలో 1,97,692 ఓట్లు లభించాయి. టిడిపికి 90,964 ఓట్లు, వైసిపికి 83,233 ఓట్లు, కాంగ్రెస్‌కు 19,964 ఓట్లు లభించాయి. మైదుకూరు అసెంబ్లీలో 1,78,168 ఓట్లు పోలయ్యాయి. టిడిపికి 83, 137 ఓట్లు, వైసిపికి 81,585 ఓట్లు, కాంగ్రెస్‌కు 9,432 ఓట్లు పోల్ కావడం గమనార్హం.

మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఓటమి

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్‌లో వైసిపి అభ్యర్థి పి.వి.మిధున్‌రెడ్డికి మంచి మెజార్టీ లభించింది. టిడిపి కూటమి తరుపున బిజెపి అభ్యర్థిగా మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం ఉదయం నుంచి అన్నమయ్య జిల్లా కేంద్రంలోని శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కౌంటింగ్‌లో ఓటమి పాలు కావడం విశేషం. వైసిపి అభ్యర్థి పి.వి.మిధున్‌రెడ్డికి 6,38,101ఓట్లు, కూటమి తరుపు బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ కుమార్‌రెడ్డి 5,56,507 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి షేక్ బషీద్ 52,123 ఓట్లు లభించాయి. వైసిపి అభ్యర్థి పి.వి.మిధున్‌రెడ్డి 81,818 ఓట్ల మెజార్టీతో మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిపై గెలుపొందడం గమనార్హం.



బద్వేల్‌లో వైసిపికే పట్టం

ప్రజాశక్తి - బద్వేలు

మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి హవా ముందర వైసిపి కొద్దిపాటి గట్టి పోటీని కూడా ఇవ్వలేకపోవటం గమనార్హం. రాష్ట్రంలోనేగాక సిఎం సొంత జిల్లాలో కూడా చావుదెబ్బ తగిలింది. వైఎస్ఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో రెండు మాత్రమే వైసిపి దక్కించుకుంది. పులివెందులలో వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి, బద్వేలులో దాసరి సుధ నామమాత్రంగా పోటీ ఇచ్చి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టు జిల్లాలో రెండు స్థానాలలో వైసిపి తన ఉనికిని కాపాడుకుంది. రాష్ట్రంలో గత ఎన్నికలలో 151 స్థానానికి సాధించిన వైసిపి ఏ దశలోనూ టిడిపి కూటమికి గట్టి పోటీ ఇవ్వలేక ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో కూడా ఒక అధికార పార్టీ ఇంత గోరంగా చావుదెబ్బ తగిలి చతికిలపడడం ఇదే మొదటి సారి. వైసిపి నామమాత్రంగా సింగిల్ డిజిట్ కే పరిమితం కావడం సొంత పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గత ప్రభుత్వ వైసిపి పాలనలో మంత్రులుగా పదవులు పొందిన ఒక్కరు కూడా గెలవకపోవడం ఒకింత ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తోంది. నియోజకవర్గంలో 2,17,747 మంది ఓటర్లలో 1,08,407 మంది పురుషులు, 1,09,335 మంది మహిళలు, ఇతరులు అయిదుగురు ఉండగా 1,79,785 మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అందులో పురుషులు 87,881 మంది, 91,903 మంది మహిళలు, ఇతరులు ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలట్ ద్వారా 1692 మంది, సర్వీసు ఓటర్లుగా 102 మంది తమ ఓటు వేశారు. బద్వేల్ వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధకు మొదటి రౌండ్లో- 4522, రెండో రౌండ్ లో - 4535, మూడో రౌండ్లో- 4689, నాలుగో రౌండ్లో - 3526, ఐదో రౌండ్లో - 4404 ఓట్లతో వరుసగా 20వ రౌండ్ వరకు తన ప్రత్యర్థి కూటమి బిజెపి అభ్యర్థి బొజ్జా రోషన్న పై కొద్దిపాటి ఆధిపత్యాన్ని సాధిస్తూ చివరికి 19,676 ఓట్లతో గెలుపొందారు. తన విజయానికి కారకులైన ప్రజలకు, వైసిపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలో అరాచక పాలన అంతం

సంబరాల్లో టిడిపి శ్రేణులు



కడప ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొనసాగించిన రాక్షస, అరాచక పాలనను భరించలేక ప్రజలు ఈ ఎన్నికల్లో వైసిపికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఓటమి చవిచూపించారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి విజయదుందబి మోగించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల విజయోత్సవ సంబరాలు మంగళవారం ఎన్‌టిఆర్ కూడలిలో అంబరాన్ని అంటాయి. బాణాసంచా మోతలు, డప్పు వాయిద్యాల మధ్య నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపికి ఓట్లు వేయడానికి అమెరికా నుంచి రాష్ట్ర ప్రజలు వస్తే, జగన్ ఓటమి పరిస్థితి చూడలేక ఆయన తల్లి విజయమ్మ అమెరికాకు వెళ్లారని చెప్పారు. కూటమి అభ్యర్థులు 70, 60 వేల మెజార్టీతో గెలుపొందారంటే ప్రజలు వైసిపిపై ఎంత వ్యతిరేకత ఉందో ఓటు ద్వారా చూపించారన్నారు. సభ్యత, సంస్కారం, మరచి, చెడు అని లేకుండా నోటికి వచ్చింది మాట్లాడితే ఓటర్లు ఇంటికే పంపుతామని నిరూపించారన్నారు. రాక్షస పాలనను అంతం అందించిన తెలుగు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నగర అధ్యక్షులు శివకొండారెడ్డి మాట్లాడుతూ ప్రజలు అవకాశం ఇస్తే జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన కొనసాగించక, నియంతలా ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు, జైళ్ళకు పంపి పైశాచిక ఆనందం పొందారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అరాచక పాలనను ప్రజలు సహించబోరన్నది ఈ ఎన్నికల్లో నిరూపణ అయిందన్నారు. ఇక రాష్ట్రంలో రామరాజ్యం చంద్రబాబు పాలనతో కొనసాగుతుందని తెలిపారు. నగరాన్ని అన్ని విధాల టిడిపి ఎమ్మెల్యే మాధవి అభివృద్ధి చేసి చూపిస్తారని పేర్కొన్నారు. మాధవిని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



స్వీట్లు పంచి సంబరాలు చేసుకుంటున్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



దేవుని కడప ఆలయాన్ని సందర్శిస్తున్న మాధవి

మాధవి.. తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి మంగళవారం ఎన్నికల కౌంటింగ్‌కు ముందు దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయం వరించాలని మొక్కుకున్నారు. ఎట్టకేలకు కడప ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దుల శంకర్, కృష్ణారెడ్డి, అడవాల రాజా, మురికి నాటి అంజి, సాయి పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సంబరాలు

కడప : తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో సునామీ విజయం సాధించింది. కడప జిల్లాలో ఏడు స్థానాలకు గాను ఐదు స్థానాల్లో విజయదుంబి మోగించింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ బానా సంచా కాల్చి, స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. **చెన్నూరు :** రాష్ట్రంలో తెలుగుదేశం . బిజెపి జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి భారీ మెజార్టీతో గెలవడంతో చెన్నూరు మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలుసంబరాల్లో మునిగిపోయారు. చెన్నూర్‌లో పలు ప్రాంతాల్లో బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కమలాపురం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పుత్త చైతన్యరెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో చెన్నూరు మండలంలో ప్రతి గ్రామంలోనూ బాణాసంచా పేల్చారు. చెన్నూరు మండలం రామనపల్లి గ్రామంలో చైతన్య రెడ్డి గెలవడంతో గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి. శ్రీలక్ష్మి. పలువురు కార్యకర్తలు కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు.

టిడిపి నేతల విజయోత్సవ సంబరాలు



నిమ్మనపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థులు అఖండ విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయోత్సవ సంబరాలను నిమ్మనపల్లి టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు సుధాకర్‌రావు, నాయకులు మునిరత్నం ఆధ్వర్యంలో టిడిపి, జనసేన కార్యకర్తలు ఘనం గా నిర్వహించారు. మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ భాష 5509 ఓట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి అయిన నిస్సాం అహ్మద్‌పై విజయం సాధించారు. ముఖ్యమంత్రి కాబోతున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, మదన పల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన షాజహాన్‌బాషాకు శుభాకాంక్షలు తెలిపారు. బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని అన్నారు. అరాచక పాలన, దౌర్జన్యాలు, కబ్జాలే నేడు వైసిపి ప్రభుత్వాన్ని కుప్ప కూలిచాయని అన్నారు. వచ్చే ఐదు సంవ త్సరాలు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు సుపరిపాలన అందిస్తారని తెలిపారు. ఎన్‌డిఎ కూటమి ఇచ్చిన ఎన్నికల మేని ఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తారని వివరించారు. ఇంతటి ఘన విజయాన్ని అందిం చిన మదనపల్లె ప్రజానీ కానికి, రాష్ట్ర ప్రజలకు, విజయం కోసం కృషి చేసిన టిడిపి కూటమి నాయకులు, కార్య కర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు చిన్న బాబు, రాజంపేట పార్లమెంటరీ బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, విజయ్, మల్లప్ప, నరేంద్ర, మురళీమోహన్, ఖాసీంఖాన్, ప్రదీప్‌సింగ్, అప్రోజ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలకడలో సంబరాల్లో టిడిపి నాయకులు

కలకడ: సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధించడంతో టిడిపి శ్రేణులు సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. మండల కేంద్రంలో పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు గా నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి గెలవడంతో కార్యకర్తలు, అభిమానులు టపాసులు కాల్చి సంబరాలను చేసుకున్నారు. రాయచోటి నుంచి ఎన్నికల కౌంటు ముగించుకొని పీలేరు వస్తున్న మల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలికే ఘనంగా పూలమాలలు వేసి టపాకాయలు కాల్చి సంబరాలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దొడ్డిపల్లి సర్పంచ్ నాగరాజా, రవిప్రకాష్‌నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వీరబల్లి :** మండలంలోని అన్ని గ్రామాల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితున్నాడని టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి, అందరికీ పంచి పెట్టారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

పుల్లంపేట : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించడంతో మండల పరిధిలోని రెడ్డిపల్లిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళి ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. రైల్వే కోడూరు జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ 11300 ఓట్ల మెజార్టీతో వైసిపి అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులపై అఖండ మెజార్టీని సాధించడంతో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తాము మొక్కుబడి పెట్టుకున్న 108 టెంకాయలను కొట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసు కోవాలని దృఢ నిశ్చయంతోనే అఖండ మెజార్టీ విజయాన్ని అందించడం జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో రానున్న ఐదేళ్ల కాలంలో చేసి నిరూపిస్తారని తెలిపారు. 2019 నుంచి రాక్షస పాలన చూసిన ప్రజలు అలసిపోయి కూటమి అభ్యర్థుల్ని అఖండ మెజార్టీతో గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, కార్యక ర్తలకు ప్రజలకి స్వీట్స్, కూల్ డ్రింక్స్ వంటివి పంచి ఆనందాన్ని చాటుకున్నారు.



పుల్లంపేటలో కేక్‌కట్ చేస్తున్న రొంపిచర్ల మురళి

రామసముద్రం: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో మదనపల్లి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా తన సమీప అభ్యర్థి నిస్సార్ అహ్మద్‌పై 5,509 ఓట్ల తేడాతో గెలుపొందారు. రామసముద్రం మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కూటమి నాయకులకు, కార్యక ర్తలకు, అభిమానులకు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఓట్ల లెక్కింపు సరళిలో ఫలితాలు షాజహాన్‌బాషాకు 97,980 ఓట్లు నమోదు అయ్యాయి. వైసిపి అభ్యర్థికి 92,471 ఓట్లు నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన పోయిందని చంద్రబాబు ఆధ్వ ర్యంలో కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో అన్ని విధాల ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రానికి అనేక కంపెనీలు తెచ్చి చంద్రబాబు నిరుద్యోగానికి చమర గీతం పాడుతాడనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలే కాదు, రాష్ట్రం కూడా అభివృద్ధి సాధించాలని నాయకుడికి ఉన్న లక్షణాలని గుర్తించు కోవాలని తెలిపారు. ప్రతి పంచా యతీలోనూ టిడిపి నాయకులు, కార్యకర్తలు కేకులు కట్ సంబరాలు జరుపుకు న్నారు. కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణంరాజు యాదవ్, నారాయణ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి శివశంకర్ శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్ రెడ్డి, చిన్నాస్వామి, సుధాకర్ రెడ్డి, తిప్పన్న, కోవా కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసిలు నరసింహులు, చలపతి నాయుడు, రామ్మూర్తి, జంగాలపల్లి వెంకటేష్, నరసాపురం ముని రాజ, చొక్కాండ్లపల్లి పెద్దిరెడ్డి, మాజీ సర్పంచి రెడ్డిశేఖర్, టైలర్ మణి పాల్గొన్నారు.



కలికిరిలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి విజయంతో కలికిరిలో కోలాహలం

కలికిరి : పీలేరులో టిడిపి సాధించడంతో కలికిరి టిడిపి శ్రేణుల్లో కోలాహలం నెలకొంది. పీలేరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో మండలంలో టిడిపి శ్రేణులు, నల్లారి అభిమానులు బాణసంచా కాల్చే ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన కిషోర్ కుమార్‌రెడ్డి 2024 ఎన్నికలు చావోరేవో అన్న పరిస్థితి నెలకొంది. అలాంటి నేపథ్యంలో జనసేన, బిజెపి, టిడిపి కూటమి ఏర్పడడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా కలిసి రావడంతో కిషోర్ కుమార్‌రెడ్డి 25 వేల అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఊహించని ఫలితాలు రావడంతో హర్షం వ్యక్తం చేశారు.



రామాపురంలో కార్యకర్తలకు కేక్ తినిపిస్తున్న ద్వారకనాథ్‌రెడ్డి

రామాపురం : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అఖండ విజయం సాధించడంతో రామాపురం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి నివాసంలో పార్టీ శ్రేణులు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు పార్టీ సాధించిన ప్రజావిజయం అని అన్నారు. రాయచోటి నియోజక వర్గంలోని టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలిపారు.



లక్కిరెడ్డిపల్లిలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

లక్కిరెడ్డిపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అత్యధిక మెజార్టీతో 166 స్థానాలు రాయచోటి నియోజ కవర్గం టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి విజయకేతనం ఎగురవే యడంతో పార్టీ కార్యకర్తల్లో సంబరాలు మిన్నంటాయి. టిడిపి కార్యాలయంలో నాయకులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి బాణాసచా కాల్చి సంబరాలు చేసుకు న్నారు. కార్యక్రమంలో మండల నాయకులు అరిపుల్ల , జైచంద్రారెడ్డి, డాక్టర్ షఫినాయక్ , రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మసూద్ పాల్గొన్నారు.

'మండిపల్లి' సొంత గ్రామంలో సంబరాలు

చిన్నమండెం : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దాదాపు 2495 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో మండలంలో ఆయన సొంత గ్రామంలో టిడిపి కార్యకర్తలు, అభిమానులు బాణాసంచాలు కాల్చి కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత చిన్నమండెం మండల వాసి తిరిగిఎమ్మెల్యేగా గెలుపొందడంతో ప్రజలు హర్షించారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ప్రచారం కొనసాగించిన రాంప్రసాద్ రెడ్డికి మండలవాసులు తమ మద్దతు తెలిపారు.



బాణసంచా పేల్చుతున్న టిడిపి నాయకులు

'మండిపల్లి'కి అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం

ప్రజాశక్తి-గాలివీడు



మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి నియోజకవర్గం నుంచి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తొలిసారిగా గెలిపి అసెంబ్లీలో అడు గుపెట్టే అవ కాశం రావడంలో అభినంద నీయ మని మండలంలోని టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేఉశారు. గత 30 సంవత్సరాల నుంచి మండిపల్లి కుటుంబం ప్రజాసేవలో ఉందని అన్నారు. రాంప్రసాద్‌రెడ్డి తండ్రి మాజీ శాసనసభ్యుడు మండిపల్లి నాగిరెడ్డి మృతి చెందడంతో ఆయన చిన్నాన్న నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. తర్వాత ఆ కుటుంబానికి అసెంబ్లీలో పెట్టే అవకాశం రాలేదని చెప్పారు. ఇన్ని సంవత్సరాలకు మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా బరిలో గెలుపొందడం హర్షనీయం అన్నారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మొట్ట మొదటి సారిగా శాస నసభ్యుడుగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ప్రజలు కల్పిం చారని అన్నారు. ఈ సందర్భంగా గాలివీడు చుట్టు పక్క గ్రామాలు గేటు నుంచి బస్టాండ్ వరకు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.భవిష్యత్తులో మరిన్నీ పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



రామసముద్రం: ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి, జనసేన నాయకులు



రైల్వేకోడూరు : ముక్కా రూపానందరెడ్డిని సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు



పుల్లంపేట: ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న టిడిపి శ్రేణులు



ఆర్ఒ చేతుల మీదుగా మైదుకూరు ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న పుట్టా సుధాకర్ యాదవ్



ఆర్ఒచేతుల మీదుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న ఎన్.వరదరాజులరెడ్డి



ఆర్ఒచేతుల మీదుగా కడప ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న మాధవి



ఆర్ఒచేతుల మీదుగా రాయచోటి ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న రాంప్రసాద్‌రెడ్డి




ఆర్ఒచేతుల మీదుగా జమ్మలమడుగు ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న ఆది నారాయణరెడ్డి

హ్యాట్రిక్ రేసులో ఐదుగురు బోల్తా


ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమంటే ఆషామాషి పనికాదు. ప్రజల మనసెరిగి, వారికి సేవచేయడంలో సఫలీకృతమైతే తప్ప వరుస గెలుపులు సాధించలేరు. హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకోవడంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మినహాయిస్తే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎస్.బి.అంజాద్‌బాషా, పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి.

ఫలించని అంజాద్ సెంటిమెంట్




ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజాద్‌బాషా మూడో సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవడంలో బోల్తాపడ్డారు. కడప ఎమ్మెల్యేగా ఇప్పటి వరకు ఎవరు హ్యాట్రిక్ విజయం సాధించలేదు. 72 ఏళ్ల రాజకీయ చరిత్రలో మూడో సారి విజయం సాధించిన వారు ఒక్కరూ లేరు. ఈ సెంటిమెంట్‌ను వైసిపి ఎమ్మెల్యేగా 2014లో ఎస్.బి. అంజాద్‌బాషా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన దుర్గాప్రసాద్‌పై 45,205 ఓట్ల మెజారిటీతో మొదటిసారిగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో కూడా వైసిపి అభ్యర్థిగా ఎస్.బి.అంజాద్‌బాషా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమీర్‌బాబుపై 54794 ఓట్ల మెజార్టీతో రెండవసారి కూడా ఘన విజయం సాధించారు. రెండవసారి గెలిచిన అంజాద్‌బాషాకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా చోటు లభించింది. ఐదేళ్ల పాలలో ఆయన మంత్రిగాను కొనసాగారు. 2024 ఎన్నికల్లో మూడవ సారీ కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి రెడెప్పగారి మాధవి చేతిలో ఓటమి చెందడంతో హ్యాట్రిక్ విజయాలకు బ్రేక్ పడింది.

రఘురాముడి హ్యాట్రిక్‌కు యాదవ్ బ్రేక్




మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు హ్యాట్రిక్ సాధించిన నాయకుడు ఎవరూ మైదుకూరు అసెంబ్లీలో లేరు. 2014, 2019లో రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి ప్రస్తుతం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి వైసిపి తరఫున పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధిస్తే గతంలో లేని హ్యాట్రిక్ రికార్డును ఆయన సొంతం చేసుకుంటారు. 69 ఏళ్ల మైదుకూరు చరిత్రను తెలుగుదేశం పార్టీ నుంచి మూడో సారి పోటీ చేస్తున్న పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ తన విజయంతో బ్రేక్ చేశారు.

శిష్యుడిపై గురువుదే పైచేయి



ప్రొద్దుటూరు నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం తహతహలాడుతున్నారు. 2014లో ఆయన తొలిసారిగా గురువుగా భావించే మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిపై 12,945 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వరదకు మరో శిష్యుడైన మల్లెల లింగారెడ్డిపై రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి 43,148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో మళ్లీ గురువులాంటి వ్యక్తి నంద్యాల వరద రాజులరెడ్డిపై పోటీ చేసిన రాచమల్లు హ్యాట్రిక్ విజయానికి బ్రేక్ పైడింది. శిష్యుడిపై విజయం సాధించి వరద రాజులరెడ్డి పైచేయి సాధించారు.

రవీంద్రుడి విజయానికి చైతన్య అడ్డు



కమలాపురం నుంచి రవీంద్రనాథ్‌రెడ్డి 2014లో టిడిపి అభ్యర్థి పుత్తా నరసింహారెడ్డిపై 5345 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 2019 లోనూ పుత్తాపై 27,333 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి తరుపున తొలిసారిగా పుత్తా చైతన్యరెడ్డి బరిలో నిలిచి రవీంద్రనాథ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని అడ్డుకున్నారు.

'నల్లారి' చేతిలో 'చింతల' అపజయం



పీలేరు అసెంబ్లీ నుంచి వైసిపి తరపున ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న చింతల రామచంద్రారెడ్డి పోటీ చేసిన ఆయన 2014లో జైసమైక్యాంధ్ర నుంచి పోటీ చేసిన నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిపై 15306 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 2019లోనూ కిషోర్‌కుమార్‌రెడ్డిపైనే చింతల రామచంద్రారెడ్డి 7874 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. పీలేరు నుంచి తెలుగుదేశం పార్టీ తరపున అసెంబ్లీకి పోటీ చేసిన నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా శ్రమించి చింతల హ్యాట్రిక్ విజయాన్ని అడ్డుకున్నారు.

'గడికోట', 'కొరముట్ల'కు ఐదోసారి చుక్కెదురు



లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి తనయుడు శ్రీకాంత్‌రెడ్డి వైసిపి అధినేత జగన్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. అందుకే 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీకాంత్‌రెడ్డి జగన్ సూచనలతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2012 ఉప ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014, 2019లో వైసిపి ఎమ్మెల్యేగానే సమీప ప్రత్యర్థి రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డిపై గెలిచారు. జగన్‌కు ఎంతో నమ్మకస్తుడుగా ఉన్న శ్రీకాంత్‌రెడ్డి ఐదవ సారి వైసిపి అభ్యర్థిగా ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో పర్యటిస్తూ గెలుపునకు సహకరించాలని నేతలను కోరుతున్నారు. ఈ నియోజకవర్గంలో వైఎస్ కుటుంబానికి కొంత ఆదరణ ఉండడం జగన్‌పై ఉన్న అభిమానం ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తుందని ఆయన గట్టిగా నమ్మారు. ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చేతిలో శ్రీకాంత్‌రెడ్డి ఓటమి చవిచూశారు. ఏదేమైనా రాయచోటిలో జరిగిన హోరాహోరీ పోరులో 1355 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శ్రీకాంత్‌రెడ్డి ఐదోసారి చుక్కెదురైంది.

రైల్వేకోడూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2009 ఎన్నికల్లో కొరముట్ల శ్రీనివాసులు కాంగ్రెస్ తరపున ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. 2011లో కాంగ్రెస్ పార్టీకి, పదవికి రాజీనామా చేసిన కొరముట్ల శ్రీనివాసులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైసిపిలో చేరిపోయారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలలో వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన కొరముట్ల శ్రీనివాసులు మరోసారి గెలుపొంది తన సత్తా చాటారు.




2014లో జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. ఇక్కడ ప్రజలు పార్టీల కన్నా అభ్యర్థుల గుణగణాలను పరిగణలోకి తీసుకొని ఓటర్లు తీర్పు ఇవ్వడం జరుగుతోంది. 1983లో ఎన్టీఆర్ అభిమానంతో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తూ వస్తున్న ప్రజలు 2004 నుంచి కాంగ్రెస్, వైసిపి పార్టీలను ఆదరిస్తూ వస్తున్నారు. 2019 లోనూ విజయం సాధించారు. 2024లోనూ ఐదోసారి పోటీలో ఉన్నారు. కూటమిలో భాగంగా రైల్వేకోడూరు అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించడంతో ముక్కా రూపానందరెడ్డి అనుచరుడుగా ఉన్న ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్‌కు జనసేన కండువా కప్పి జనసేన టికెట్ ఇప్పించి ఎన్నికల బరిలోకి దింపారు. కూటమి అభ్యర్థిని గెలిపించుకుని రైల్వేకోడూరులో కూటమికి పూర్వవైభం తీసుకొచ్చారు. కొరముట్ల శ్రీనివాసులుపై ఆరవ శ్రీనివాసులు 10,699 ఓట్ల ఆధిక్యతో విజయం సాధించారు.

జగన్‌కు భారీగా తగ్గిన మెజార్టీ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యాన్ని సాధించిన జగన్ తన మెజార్టీ మాత్రం భారీగా తగ్గింది. 2019 ఎన్నికల్లో 91,110 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ముఖ్యమంత్రి పీఠాన్ని రెండో సారి అధిష్టించాలనే పట్టుదలతో మూడో సారి బరిలోకి దిగారు. పులివెందుల నియోజకవర్గం వైఎస్ కుటుంబానికి కోటవంటిదని చెప్పవచ్చు. 2014లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసిన జగన్‌మోహర్‌రెడ్డి 75,243 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి సతీష్‌కుమార్‌రెడ్డిపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ అతనిపైనే 90110 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. తాజా ఎన్నికల్లో జగన్‌తో టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పోటీపడ్డారు. ఈ సారి ఎలాగైనా లక్షపైచిలుకు మెజార్టీ సాధించాలనే పట్టుదలతో జగన్ ఉన్నారు. జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్.భారతి, ఇతర కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పాత, కొత్త ప్రత్యర్థుల మధ్య మళ్లీ పోరు సాగింది. ఏదిఏమైనా పులివెందుల్లో వైఎస్ జగన్ విజయం నల్లేరుపై నడకే అన్న చందంగా మారిన విజయంలో మాత్రం గతం కంటే మెజార్టీ భారీగా తగ్గింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో 2019 కన్నా 28,423 ఓట్లు తగ్గాయి. 22 రౌండ్లలోనూ వైసిపి అభ్యర్థి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధిక్యం సాధించారు. జగన్మోహన్‌రెడ్డికి 1,16,315 ఓట్లు రాగా, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి 54,628 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డికి 10,083 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డిపై జగన్ 61,687 మెజార్టీతో గెలుపొందారు.



ప్రతి రౌండ్‌లోనూ జగన్‌కే మెజార్టీ

పులివెందుల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ప్రతి రౌండ్‌లోనూ జగన్‌కు ఆధిక్యం లభించింది. 22 రౌండ్లలోనూ వైసిపి అభ్యర్థి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధిక్యం సాధించారు. మొదటి రౌండ్‌లో వైసిపికి 4434, కూటమికి 2546 వచ్చాయి. వైసిపికి 1888 ఆధిక్యం లభించింది. రెండవ రౌండ్‌లో వైసిపికి 5845 కూటమికి 2558 వైసిపికి 3287 ఆధిక్యం, మూడో రౌండ్‌లో వైసిపికి 5044 కూటమికి 2053 వైసిపికి 2991 ఆధిక్యం, నాలుగో రౌండ్లో వైసిపికి 6257, కూటమికి 1802 వైసిపికి 4455 ఆధిక్యం ఐదో రౌండ్లో వైసిపికి 7092, కూటమికి 2447 వైసిపికి 4645 ఆధిక్యత, ఆరవ రౌండులో వైసిపికి 6292, కూటమికి 2266 వైసిపికి 4026 ఆధిక్యం, ఏడవ రౌండ్‌లో వైసిపికి 5602 కూటమికి 2324 వైసీపీకి 3278 ఆధిక్యం, ఎనిమిదవ రౌండ్ లో వైసీపీకి 6198 కూటమికి 2395 వైసీపీకి 3803 ఆదిక్యం, వైసిపికి 6399 కూటమికి 2236 వైసిపికి 4163 ఆధిక్యం, పదవ రౌండ్‌లో వైసిపికి 7087 కూటమికి 2280 వైసిపికి 4807 ఆధిక్యం, 11 రౌండ్‌లో వైసిపికి 5419 కూటమికి 2735 వైసిపికి 2684 ఆధిక్యం, 12 రౌండ్‌లో వైసిపికి 5450 కూటమికి 3487 వైసిపికి 1963 ఆధిక్యం, 13 రౌండ్‌లో వైసిపికి 4614 కూటమికి 2954 వైసిపికి 1660 ఆధిక్యం, 14వ రౌండ్‌లో వైసిపికి 4711 కూటమికి 2708 వైసిపికి 2003 ఆధిక్యం, 15వ రౌండ్‌లో వైసిపికి 4530 కూటమికి 2478 వైసిపికి 2052 ఆధిక్యం, 16వ రౌండ్‌లో వైసిపికి 5136 కూటమికి 2507 వైసిపికి 2629 ఆదిక్యం, 17 రౌండ్‌లో వైసిపికి 4543 కూటమికి 2406 వైసిపికి 2497 ఆధిక్యం, 18 రౌండ్‌లో వైసిపికి 4479 కూటమికి 2513 వైసిపికి 1966 ఆధిక్యం, 19 రౌండ్‌లో వైసిపికి 4312 కూటమికి 2089 వైసిపికి2223 ఆధిక్యం, 20 రౌండ్‌లో వైసిపికి 4434 కూటమికి 2546 వైసిపికి 1888 ఆధిక్యం, 21 రౌండ్‌లో వైసిపికి 3905 కూటమికి 2093 వైసిపికి 1002 ఆధిక్యం, 22 రౌండ్‌లో వైసిపికి 2094 కూటమికి 1352 వైసిపికి 742 ఆధిక్యం పోస్టల్ బ్యాలెట్‌లో వైసిపికి 427 కూటమికి 212 వైసిపికి 215 ఆధిక్యం వచ్చింది.

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల విజేతలు

1. కడప అసెంబ్లీ
1. ఆర్.మాధవి (తెలుగుదేశం)- 90,988
2. అంజద్‌బాషా (వైసిపి)- 72,128
3. అఫ్జల్‌ఖాన్ (కాంగ్రెస్) - 24,500

2. బద్వేల్ (ఎస్సీ) అసెంబ్లీ
1. డాక్టర్ సుధా (వైసిపి) - 90,410
2. బి.రోషన్ (బిజెపి) - 71,843
3. ఎన్.డి.విజయజ్యోతి (కాంగ్రెస్) - 7,366

3. పులివెందుల అసెంబ్లీ
1. జగన్‌మోహన్‌రెడ్డి (వైసిపి) - 1,16,315
2. ఎం.రవీంద్రనాథ్‌రెడ్డి (టిడిపి) - 54,628
3. ధృవకుమార్‌రెడ్డి (కాంగ్రెస్) - 10,083

4. కమలాపురం అసెంబ్లీ
1. పుత్తా చైతన్య రెడ్డి (టిడిపి) - 95,207
2. పి.రవీంద్రనాథ్‌రెడ్డి (వైసిపి) - 69,850
3. సి.బాలచెన్నయ్య (బిఎస్‌పి) - 2,261

5. జమ్మలమడుగు అసెంబ్లీ
1. సి.ఆదినారాయణరెడ్డి (బిజెపి) - 1,09,640
2. ఎం సుధీర్‌రెడ్డి (వైసిపి) - 92,499
3. బ్రహ్మానందరెడ్డి (కాంగ్రెస్)- 4,222

6. మైదకూరు అసెంబ్లీ
1.సుధాకర్ యాదవ్ (టిడిపి) - 96,181
2. ఎస్.రఘురామిరెడ్డి (వైసిపి) - 75,231
3. జి.శ్రీరాములు (కాంగ్రెస్) - 4,579

7. ప్రొద్దుటూరు అసెంబ్లీ
1. వరదరాజులరెడ్డి (టిడిపి) - 1,06,712
2. శివప్రసాద్‌రెడ్డి (వైసిపి) - 83,968
3. మహమ్మద్ నజీర్ (కాంగ్రెస్) - 6,016

8. కోడూరు(ఎస్సీ) అసెంబ్లీ
1. ఆరవ శ్రీధర్ (జనసేన) - 77,701
2. శ్రీనివాసులు (వైసిపి) - 67,002
3. గోశాల దేవి (కాంగ్రెస్) - 2,113

9. రాయచోటి అసెంబ్లీ
1. రాంప్రసాద్‌రెడ్డి (టిడిపి) - 93,836
2. గండికోట శ్రీకాంతరెడ్డి (వైసిపి) - 92,481
3. అల్లాబకాష్ (కాంగ్రెస్) - 5529

10. రాజంపేట అసెంబ్లీ
1. అమర్‌నాథ్‌రెడ్డి (వైసిపి) - 92,609
2. సుగవాసి బాలసుబ్రమణ్యం (టిడిపి) - 85,593
3. బుక్కే విశ్వనాథ్‌నాయక్ (సిపిఐ) - 1014

11. పీలేరు అసెంబ్లీ
1. కిషోర్‌కుమార్‌రెడ్డి (టిడిపి) - 1,03,136
2. రామచంద్రారెడ్డి (వైసిపి) - 79,498
3. సోమశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్) - 3,367

12. మదనపల్లె అసెంబ్లీ
1.షాజహాన్‌బాషా (టిడిపి) - 95,745
2.నిస్సార్ అహ్మద్ (వైసిపి) - 91,626
3. పవన్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) - 5,940

13. తంబళ్లపల్లె అసెంబ్లీ
1.ద్వారకనాథ్‌రెడ్డి (వైసిపి) - 94,136
2. డి.జయచంద్రారెడ్డి (టిడిపి) - 80,033
3. చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్) - 3,444


1. కడప పార్లమెంట్
1. వైఎస్.అవినాష్‌రెడ్డి (వైసిపి) - 5,97,101
2. సి.భూపేష్‌రెడ్డి (తెలుగుదేశం) - 5,31,611
3. వైఎస్.షర్మిల (కాంగ్రెస్) - 1,35,731

2. రాజంపేట పార్లమెంట్
1. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (వైసిపి) - 6,38,325
2. కిరన్‌కుమార్‌రెడ్డి (బిజెపి) - 5,56,507
3. ఎస్.కె.బాషిద్ (కాంగ్రెస్) - 52,123

తండ్రి ఎమ్మెల్యేగా, తనయుడు ఎంపీగా విజయం

ప్రజాశక్తి - చాపాడు

2024 సార్వత్రిక ఎన్నికల్లో పుట్టా ఇంట మరపురాని సంఘటన చోటుచేసుకుంది. ఒకేసారి తండ్రి ఎమ్మెల్యేగా తనయుడు ఎంపీగా విజయం సాధించారు. పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ చేసి వైసిపి అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డిపై 21,249 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఆయన కుమారుడు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు





అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ టిడిపి తరపున పోటీ చేసి వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌పైన 1,80,000 ఓట్ల అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించారు. తండ్రి తనయులు ఎమ్మెల్యేగా ఎంపీగా ఒకేసారి గెలవడంతో టిడిపి నాయకుల్లో ఆనందం వెల్లి విరుస్తున్నది. మైదుకూరు ప్రాంత అభివృద్ధికి తండ్రి తనయులు కృషి చేస్తారని తండ్రి తనయులు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

మైదుకూరులో 69 ఏళ్ల సంప్రదాయానికి బ్రేక్

ప్రజాశక్తి-చాపాడు

1955లో మైదుకూరు నియోజక వర్గం ప్రారంభమై 69 సంవత్సరాలు అయింది. అప్పట్నినుండి ఇప్పటి వరకు ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ప్రజలు పట్టం కడు తున్నారు. ఇప్పటికి 14 సార్లు ఎన్నికలు జరుగగా 14 దఫాలు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. సమీప ప్రత్యర్థులు కూడా ఆసామాజిక వర్గానికి చెందన వారు మాత్రమే నిలబడటం విశేషం. నియోజకవర్గ ప్రారంభంలో మాత్రమే వి.చిదానందం సమీప ప్రత్యర్థిగా నిలిచారు. 2014, 2019లో బిసి సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్‌యాదవ్ గట్టి పోటీని ఇచ్చినప్పటికీ ఓటమి పొందారు. ప్రస్తుత ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా తిరిగి బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీలు కూడా తమ అభ్యర్థులను రెడ్డి సామాజిక వర్గాన్ని మాత్రమే నిలిపేవారు. అందుకే ఏపార్టీ నుంచి అభ్యర్థి విజయం సాధించినా ఫలితంలేక సామాజిక వర్గానికి చెందిన వారే నిలిచేవారు. గతంలో గెలిచిన అభ్యర్థులను పరిశీలిస్తే 1955లో బి.రామారెడ్డి, 1962లో పి.ఎన్.రెడ్డి, 1967, 1972లో ఎస్‌పి నాగిరెడ్డి 1978, 1983 డిఎల్. రవీంద్రారెడ్డి, 1985లో ఎస్.రఘురామిరెడ్డి, 1989, 1994లో డిఎల్. రవీంద్రారెడ్డి, 1999 ఎస్.రఘురామిరెడ్డి, 2004, 2009లో డిఎల్. రవీంద్రారెడ్డి, 2014, 2019లో ఎస్.రఘురామిరెడ్డి ఎన్నికైనారు. నియోజకవర్గంలో కాపుల తరువాత అధికంగా ఉండేది బిసిలు మాత్రమే. అధికార పార్టీ సహకారంతో అయిదేళ్లుగా తాను చేసిన అభివృద్ధి పనుల ద్వారా విజయం సాధిస్తామని టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజా ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించడంతో 69 ఏళ్ళ రికార్డును చెరిపేశారు. ప్రజలు 69 ఏళ్ళగా కొనసాగుతున్న రికార్డు బ్రేక్ అయింది.

డిఎల్ మెజార్టీ పదిలం

మైదుకూరు అసెంబ్లీ డిఎల్ రవీంద్రారెడ్డి ఎక్కువ సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది తన హవా కొనసాగించారు. 1955 నుంచి ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత ఎన్నికలతో కలిపి 15 సార్లు అవుతాయి. అందులో ఎనిమిది సార్వత్రిక ఎన్నికల్లో డిఎల్ బరిలో నిలిచి ఆరు సార్లు విజయం సాధించారు. రెండు సార్లు మాత్రమే ఓటమి పాలయ్యారు. 1978లో ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో నిలిచిన డిఎల్ తొలిసారి విజయం సాధించి మైదుకూరులో స్థానం సంపాదించుకున్నారు. ఆ తరువాత 1983, 1989, 1994, 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించారు. 1985, 1999 ఎన్నికల్లో పోటీలో నిలిచినప్పటికీ ఓటమి చెందారు. 2014 ఎన్నికల నుంచి ఆయన పోటీలో లేరు. 2024లో మాత్రం టిడిపికి మద్దతు తెలిపారు. గెలుపొందిన వారిలో అత్యధిక మెజార్టీ, అత్యల్ప మెజార్టీ సాధించిన రికార్డు కూడా ఆయనకే సొంతం. 1978లో ఇండిపెండెంట్‌గా ఎన్నికలలో నిలిచి జనతా పార్టీ అభ్యర్థి ఎస్.చిన్ననాగిరెడ్డిపై 335 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1983లో పిఎన్ రెడ్డిపై 5067 ఓట్లు, 1989 ఎన్నికలలో రికార్డ్ స్థాయిలో 33,358 ఓట్ల మెజార్టీ సాధించారు. 1994లో కేవలం 28 ఓట్లతో మాత్రమే విజయం దక్కించుకున్నారు. 2004లో 7881 ఓట్ల మెజార్టీ, 2009లో 4361 ఓట్ల మెజార్టీ సాధించారు. 2014 ఎన్నికలలో టిడిపి అభ్యర్థి పుట్టాకు తన మద్దతు తెలిపినప్పటికీ గెలుపును అందించలేకపోయారు. ఏడుసార్లు తాను పోటీ పడ్డ చిరకాల ప్రత్యర్థి ఎస్.రఘురామిరెడ్డికి 2019 ఎన్నికలలో తన మద్దతు తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌కు మద్దతు తెలిపారు. ఆయన విజయంతోనైనా డిఎల్ మెజార్టీ రికార్డు బద్దలవుతుందని భావించినా సాధ్యం కాలేదు.



ఆర్ఒ చేతుల మీదుగా కడప ఎంపీగా డిక్లరేషన్ అందుకుంటున్న అవినాష్‌రెడ్డి



ఆర్ఒ చేతుల మీదుగా బద్వేలు ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న డాక్టర్ సుధా



ఆర్ఒ చేతుల మీదుగా కమలాపురం ఎమ్మెల్యేగా డిక్లరేషన్ అందుకుంటున్న పుత్తా చైతన్యరెడ్డి

'రఘురాముడి' హ్యాట్రిక్ రికార్డ్‌కు 'పుట్టా' బ్రేక్

ప్రజాశక్తి - చాపాడు


పుట్టా సుధాకర్ యాదవ్

రెండుసార్లు వరుస విజయాలతో హ్యాట్రిక్ లక్ష్యంతో పోటీలో నిలిచిన శెట్టిపల్లి రఘురామిరెడ్డిని ఓడిస్తూ ఎన్‌డిఎ కూటమి టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ బ్రేక్ వేశారు. మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు అత్యధికంగా 8సార్లు పోటీలో నిలిచి డిఎల్ రవీంద్రారెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అది కూడా వరుసగా రెండుసార్లు మాత్రమే విజయం సాధించారు. ఇప్పటివరకు హ్యాట్రిక్ సాధించిన నాయకుడు ఎవరూ మైదుకూరు అసెంబ్లీలో లేరు. ప్రస్తుతం గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి ప్రస్తుతం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి వైసిపి తరపున పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధించి ఉంటే గతంలోలేని హ్యాట్రిక్ రికార్డు ఆయన సొంతం అయ్యేది. ప్రస్తుతం ఆయన ఓటమి చెందడంతో మైదుకూరులో కొన్నేళ్లపాటు ఈ రికార్డును ఏర్పరిచేందుకు రాబోయే తరం నాయకులు కష్టపడాల్సి వస్తుంది. 1955 నుంచి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు, పోటీలో నిలిచిన అభ్యర్థులు, వారి పార్టీలు మెజార్టీలను గమనిస్తే... 1955లో ఇండిపెండెంట్ అభ్యర్థి బి.రామారెడ్డి మరో ఇండిపెండెంట్ అభ్యర్థి వి.చిదానందంపై 11,771 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1962లో స్వతంత్ర అభ్యర్థి పి.నారాయణరెడ్డి సిపిఐ అభ్యర్థి పిఎల్ రెడ్డిపై 5,717 ఓట్లతో గెలుపొందారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌పి నాగిరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి గంగవరం రామిరెడ్డిపై 809 ఓట్లతో గెలుపొందారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌పి నాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1978లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా డిఎల్ రవీంద్రారెడ్డి జనతా పార్టీ అభ్యర్థి ఎస్‌పి నాగిరెడ్డిపై 335 ఓట్లతో గెలుపొందారు. 1983లో కాంగ్రెస్ అభ్యర్థి డిఎల్ రవీంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి పిఎన్ రెడ్డి 5,067 మెజార్టీతో గెలుపొందారు. 1985లో టిడిపి అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి డిఎల్ రవీందర్‌రెడ్డిపై 3,695 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి డిఎల్ రవీంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డిపై అత్యధిక మెజార్టీ 33,858 ఓట్లతో గెలుపొందారు. 1994లో డిఎల్ రవీంద్రారెడ్డి రఘురామిరెడ్డిపై కేవలం 26 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి డిఎల్ రవీంద్రారెడ్డిపై 5,521లతో గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి డిఎల్ రవీంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి రఘురామిరెడ్డిపై 7,881లతో గెలుపొందారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి డిఎల్ రవీంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డిపై 4,361 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో వైసిపి అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి టిడిపి అభ్యర్థి సుధాకర్ యాదవ్‌పై 11,152 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిపి అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి పుట్టా సుధాకర్ యాదవ్‌పై అత్యధికంగా 29,344 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుతం2024లో పుట్టా సుధాకర్ యాదవ్ వైసిపి అభ్యర్థి రఘురామిరెడ్డిపై 21,299 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఘన స్వాగతం

మైదుకూరు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళ వారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఎన్‌డిఎ కూటమి టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీ సాధించారు. కడప నుంచివస్తున్న ఆయనకు మైదుకూరు బైపాస్ రోడ్డులో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ వ్యాప్తంగా సమీప ప్రత్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డిపై 21,299 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మైదుకూరు మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంటూ గత ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి భారీ మెజారిటీని ఇచ్చింది. ఇటీవల జరిగిన మైదుకూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గట్టి పోటీనిచ్చారు. పుట్టా సుధాకర్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొండడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందోత్సవం నెలకొంది.


పుట్టా సుధాకర్‌కు ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు


ప్రయాణానికి అనువుగాలేని జడ్జిగారి కొట్టాల రోడ్డు

అధ్వానం సిద్ధారెడ్డిపల్లె రోడ్డు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని జడ్జిగారికొట్టాల నుంచి సిద్ధారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే దారి చాలా అధ్వానంగా ఉంది. కడప–కర్నూలు ప్రధాన రహదారి నుంచి జడ్జిగారి కొట్టాలు వద్ద నుంచి సిద్ధారెడ్డి పల్లి గ్రామానికి గ్రావెల్ రోడ్డు వేశారు. ఈ రోడ్డు కొంతకాలంగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో గుంతలమయంగా మారింది. కంకర బయట పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కొన్నేళ్లుగా ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.3 కోట్లతో టెండర్లను కూడా ఆహ్వానించారు. అయితే కాంట్రాక్టరు పనులు ప్రారంభించేందుకు ముందుకు రాలేదు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఈ మార్గం గుండా సిద్ధారెడ్డిపల్లి, సోమాపురం, మొద్రాయిపల్లె తదితర గ్రామ ప్రజలు మైదుకూరు, దువ్వూరు, చింతకుంట ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. ద్వారకానగరం గ్రామ ప్రజలు వివిధ అవసరాల కోసం సిద్ధారెడ్డిపల్లి పంచాయతీలోకి రావాల్సి ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం రోడ్డుకు మరమతులైనా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సంబరాల్లో టిడిపి నాయకులు


సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి రాష్ట్రవ్యాప్తంగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని పూలంగళ్ల కూడలి వద్ద పెద్ద ఎత్తున టిడిపి నాయకులు చేరుకుని బాణాసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నారు. మధ్యాహ్నం వరకు పోలీస్ అదుపులో ఉన్న పట్టణం టిడిపి శ్రేణుల బైకు ర్యాలీలతో పురవీధుల్లోకి రావడంతో పోలీసులు చేసేదేమీలేక ఉండిపోవాల్సి వచ్చింది. మధ్యాహ్నం వరకు వీధుల్లో చిన్న పిల్లలు క్రికెట్ ఆడుకుంటూ సరదాగా గడిపారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో రికార్డు స్థాయిలో తెలుగుదేశం పార్టీ స్థానాలు గెలుచుకోవడంతో సంబ రాలు జరుపుకున్నారు. ముఖ్యంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సొంత మండలం సింహాద్రిపురంలో కార్యకర్తలు బాణసంచా కాల్చారు. మరికొంతమంది కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ముఖ్యంగా స్వగ్రామమైన కసు నూరులో సైతం టిడిపి కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసు కున్నారు. అనంతరం కార్యకర్తలు పులివెందుల పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు.


బాణసంచా కాల్చుతున్న కార్యకర్తలు

టిడిపి ఘన విజయం పట్ల హర్షం

సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో టిడిపి బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లోమడ మురళిమోహన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలవడం ఎంతో ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనందంలో టిడిపి-నిరాశలో వైసిపి నేతలు

వేంపల్లె : సాధారణ ఎన్నికల్లో టిడిపి విజయ ఢంకా మోగించడంతో టిడిపి నేతలు ఆనందంలో ఉన్నారు. వైసీపీ నేతలు నిరాశలో పడిపోయారు. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువడడంతో టిడిపి క్లీన్ చేసింది. అనుకున్న దానికంటే ఎక్కువగా టిడిపికి సీట్లు రావడంతో టిడిపి, బిజెపి, జనసేన నేతలు సంబరాలు చేసుకున్నారు. వైసిపి ఘోరంగా ఓడిపోవడంతో ఆ పార్టీ నేతలు ఒక్కరూ కూడా బయటి రాకుండా మౌనంగా ఉండిపోయారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు టిడిపి, వైసిపి నేతలను హౌస్ అరెస్టు చేశారు. రౌడీషీటర్లకు, నేర చరిత్ర గల వారికి పోలీసుస్టేషన్‌లో ఉంచారు. వైసిపి నేత సతీష్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు సంబరాలు చేపట్టారు. స్వీట్స్ తినిపించుకున్నారు. రోడ్లపైకి టిడిపి నేతలు ఈలలు, కేకలు వేస్తూ బిటెక్ రవి జిందాబాద్ అంటూ ఉత్సాహంగా ఒక్క సారిగా రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకున్నా వారిని ఛేదించుకుని నాలుగు రోడ్ల కూడలి వరకు టిడిపి జెండాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. టిడిపి నేత జయరామిరెడ్డి తన వర్గంతో పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. నిమ్మకాయల మహమ్మద్ దర్బార్ ఆధ్వర్యంలో భారీగా బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. టిడిపి కార్యాలయం వద్ద టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల కోలాహలంతో సందడి నెలకొంది.

ఫలితాలపై ఉత్కంఠంగా చూస్తున్న ప్రజానీకం

2024 సాధారణ ఎన్నికల్లో గెలుపోటములు తెలుసుకొనేందుకు ప్రతి ఒక్కరూ ఇంట్లోనే టివిలకు హత్తుకుపోయారు. ఫలితాలను చూస్తూ వైసిపి అభిమానులు బాధపడగా, టిడిపి అభిమానులు ఆనందంతో గడిపారు. ఎన్నికల ఫలితాలు తెలుసుకునేందుకు ప్రజలు తహతహలాడారు. వైసిపి నేతల అహంకారం వల్లే 2024 ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి చెందిందని పలువురు చర్చించుకున్నారు.


వేంపల్లెలో సంబరాలు చేస్తున్న టిడిపి నేతలు



స్వీట్లు తినిపించుకుంటున్న టిడిపి నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - వేంపల్లె

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని భావించి ప్రజలందరూ టిడిపి కూటమికి ఓట్లు వేశారని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, ఎస్పీ జయరామిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల్లో టిడిపి విజయ ఢంకా మోగించిన సందర్భంగా టిడిపి నేత డివి సుబ్బారెడ్డి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇంత విజయం సాధిస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. సైకో పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు కంకణం కట్టుకొని టిడిపికి ఓట్లు వేశారన్నారు. టిడిపి చరిత్రలోనే అతి పెద్ద విజయమన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని చెప్పారు. టిడిపి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి పాలనలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. టిడిపి ఇచ్చిన మేనిఫెస్టోను తమ అధినేత చంద్రబాబు తప్పకుండా అమలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నేత వాహనంపై రాళ్ల దాడి




పులివెందుల టౌన్ : పట్టణంలో వైసిపి నాయకుడి వాహనంపై గుర్తుతెలియ వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. వివరాల్లోకి వెళితే.. వైసిపి నేత కంచర్ల వేణుగోపాల్ రెడ్డి స్థానిక మారుతి బజార్‌లో నివాసం ఉంటున్నాడు. వేణు గోపాల్‌రెడ్డిది తొండూరు మండలానికి చెందిన పాలూరు గ్రామం. గోటూరు ఎంపీటీసీ వేణుగోపాల్‌రెడ్డి వైసిపిలో కీలక వ్యక్తిగా ఉన్నారు. మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు పార్కింగ్ చేసి ఉన్న ఇన్నోవా వాహనంపై వెనుక భాగంలో బండ రాళ్లతో అద్దాలను పగులగొట్టారు. ఇది ఎవరైనా వ్యక్తిగతంగా కక్ష పెట్టుకొని దాడి చేశారా అనే విషయం తెలియాల్సి ఉంది.

ఆదినారాయణరెడ్డి విజయకేతనం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్ రెడ్డిపై ఎన్‌డిఎ కూటమి బిజెపి అభ్యర్థి చదిపి రాళ్ల ఆది నారాయణరెడ్డి 17,191 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. గతనెల 13న జరిగిన పోలిం గ్‌లో నియోజకవర్గంలో 2,13,170 ఓట్లు పోలయ్యాయి. అందులో ఆది నారా యణరెడ్డికి 1,09,640 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థికి 92,449 ఓట్లు వచ్చాయి. మూలే సుధీర్‌రెడ్డిపై 17,191 మెజారిటీతో గెలిచారు. ఆది నారాయణరెడ్డి మంగళవారం పుట్టినరోజు కావడంతో ఒకవైపు గెలుపు మరోవైపు జన్మదిన శుభాకాంక్షలు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డికి 4,222 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థికి 1,791, స్వతంత్ర అభ్యర్థి అల్లె ప్రభావతికి 710 ఓట్లు వచ్చాయి. ఇతర స్వతంత్ర అభ్యర్థులకు 1,966 వచ్చాయి. నోటాకు 2,392 ఓట్లు పడ్డాయి. మొత్తంపై జమ్మలమడుగులో ఆది నారాయణరెడ్డి 2004, 2009లో కాంగ్రెస్ తరుపున, 2014లో వైసిపి తరుపున, 2024లో ఎన్‌డిఎ కూటమితో గెలవడంతో ఓటమెరుగని నాయకుడిగా జమ్మలమడుగు చరిత్రలో నిలిచారు.



ప్రశాంతంగా జమ్మలమడుగు

జమ్మలమడుగు రూరల్ : నియోజకవర్గం సమస్యాత్మకంగా ఉంటుందని భావించి పోలీసులు భారీగా మోహరించిన విషయం తెలిసిందే. కౌంటింగ్ రోజు మంగళవారం ఉదయం నుంచే ప్రధాన రహదారులకు కంచవేసి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలలోకి, పట్టణాలలో నుంచి గ్రామీణ ప్రాంతాలకు ప్రజలు వెళ్ళనీయకుండా చర్యలు తీసుకున్నారు. జమ్మలమడుగు మొత్తం కర్ఫ్యూ కొనసాగింది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ సౌకర్యం లేకపోవడం వల్ల కొంతవరకు అసహనానికి గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ట్రైనీ డిఎస్పీ శ్రీకాంత్, సిఐలు కరుణాకర్, రామ్‌భూపాల్, ఎస్ఐలు సుబ్బారావు, కల్పన సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఆదినారాయణ రెడ్డి గెలుపు దశకు చేరుకున్న తర్వాత జమ్మలమడుగులో అక్కడక్కడ బాణాసంచా పేల్చారు.

దేవస్థాన చైర్మన్ రాజీనామా

మైదుకూరు : మైదుకూరులో వైసిపి నాయకుల రాజీనామాల పర్వం మొదలైంది. మాధవ రాయస్వామి దేవస్థానం చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు తన పదవికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా పత్రాన్ని ఎండోమెంట్ అధికారికి పంపారు. అనివార్య కారణాలవల్ల తన పదవికి రాజీనామా చేస్తు న్నట్లు వివరణ ఇచ్చారు. తన రాజీనామాను ఆమోదించాలని శాఖ అధికారికి విన్నవించారు.

ఆరోసారి అసెంబ్లీకి నంద్యాల వరదరాజులరెడ్డి


80 ఏళ్లల్లో కూడా విస్తృత ప్రచారం - ఈ సారైనా ప్రొద్దుటూరును మంత్రి పదవి వరించేనా?

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు ప్రజలు పెద్దాయనగా పిలుచుకునే నంద్యాల వరదరాజులరెడ్డి 80 పదుల వయసులో కూడా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి ఆరోసారి అసెంబ్లీకి పయన మయ్యారు. మొదటి నుంచి కూడా గెలుపు ధీమాతో ఏమాత్రం పట్టు వదలని విక్రమార్కుడిలా టిడిపి శ్రేణులను కలుపుకుంటూ పోతూ.. ఆయన 21,353 ఓట్లతో విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్ సరళిని పరిశీలిస్తే మొదటి రౌండులో వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధిక్యం ప్రదర్శిస్తే మిగతా రౌండ్స్‌లో టిడిపి అభ్యర్థి నంద్యాల వరద రాజురెడ్డి వెను తిరగకుండా చివరి వరకు ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు. రాజుపాలెం మండలం, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు అర్బన్ అన్ని ప్రాంతాల్లో ఆధిక్యత సాధించారు.

సీనియర్ నాయకుడు వరదకు మంత్రిపదవి వరించేనా?..

ప్రొద్దుటూరు నుండి ఒకసారి టిడిపి ఎమ్మెల్యేగా నాలుగుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వరద రాజులురెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. జిల్లాలో సీనియర్ నాయకుడుగా పేరొందిన పెద్దాయన వయసు రీత్యా మరోసారి పోటీ చేసే అవకాశం లేనందున వరదరాజులరెడ్డికి మంత్రి పదవి వస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. టిడిపి అధిక నాయకుడు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.



ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

చరిత్ర తిరగ రాసిన వరద..

ప్రొద్దుటూరులో ఒకసారి ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు లేవని ప్రొద్దుటూరు చరిత్రలో ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో నంద్యాల వరదరాజురెడ్డి 6వ సారి ఎన్నికై చరిత్రను తిరగరాశారు.

పోలీసులతో తెలుగుతమ్ముళ్ల ఘర్షణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

టిడిపి కూటమీ కనీవినీ ఎరుగని రీతిలో సార్వత్రిక ఎన్నికల్లో ఆఖండ విజయం సాధించడంతో నియోజకవర్గ టిడిపి నాయకులు భూమిరెడ్డి సాయిరెడ్డి, జిల్లా టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు మంగళవారం పూలంగళ్ల సర్కిల్ వద్ద సంబరాలు చేయడానికి భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు పొట్టేలు కోస్తుండగా అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి తన సిబ్బందితో వారిని అడ్డుకోవడంతో తెలుగు తమ్ముళ్లతో ఘర్షణ చోటు చేసుకుంది. ఇక్కడ 144 సెక్షన్ అమలులో ఉందని పోలీస్‌లు అడ్డుకున్నారు. అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి టిడిపి నాయకులను ఒప్పించి వెనుకకు పంపించారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు జై చంద్రబాబు, జై తెలుగు దేశం, జై బీటెక్ రవి అంటూ నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. అక్కడ నుంచి శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి సమీపంలో పొట్టేలు కోసి చంద్రబాబు చిత్రపటానికి రక్తాభిషేకం చేశారు.



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న టిడిపి శ్రేణులు



కౌంటింగ్ కేంద్రంలో భద్రపరిచిన ఇవిఎంలు



కలెక్టర్ సమక్షంలో కౌంటింగ్ కేంద్రాన్ని తెరుస్తున్న ఎన్నికల సిబ్బంది



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కడప ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్



కడప కౌంటింగ్ కేంద్రంలో ఫలితాల కోసం వేచి ఉన్న అభ్యర్థులు



నిర్మానుష్యంగా ఉన్న రోడ్లు

ముద్దనూరులో రోడ్లు నిర్మానుష్యం

ప్రజాశక్తి - ముద్దనూరు

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మంగళవారం ముద్దనూరులో 144 సెక్షన్ అమలు చేశారు. సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ముద్ద నూరులోకి వాహనాల రాకపోకలు సాగించకుండా నాలుగు రోడ్ల వద్ద బారికేడ్లు పెట్టి, పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. దుకాణాలు మూసేశారు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

మూడో ప్రయత్నంలో పట్టు సాధించిన 'పుట్టా'

ప్రభుత్వ వ్యతిరేకత, రెండు దఫాలు వరుస ఓటమిని ప్రజల్లోకి తీసుకుపోవడంలో సఫలం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఘనవిజయం సాధించారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీలో నిలిచి ఓటమి పాలయ్యారు. అయినా ఏమాత్రం కుంగిపోకుండా మూడోసారి పోటీలో నిలిచి గట్టిగా ప్రయత్నించి ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో పుట్టా తన కృషిని నిలుపుకున్నారు. మైదుకూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటికి 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా 14 సార్లు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 70 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తు 2024లో బిసి సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా విజయకేతనం ఎగురవేశారు. కార్యకర్తలతో స్నేహభావంతో మెలుగుతూ, ఆపద సమయాల్లో ఆదుకుంటూ, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రశ్నిస్తూ అవసరమైతే కోర్టులకు వెళ్లి పోరాడడం.. మైదుకూరులో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజకీయ మేధావి రెడ్డి సామాజిక వర్గ బలమైన నేత మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మద్దతు పొందడంలో పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కలిసి వచ్చిన అంశాలు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి గాలివీయడం, బిజెపి, జనసేన కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపునకు కారణమయ్యాయి. మైదుకూరు నియోజకవర్గ అసెంబ్లీ చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా కేవలం మైదుకూరు మండలంలోని 13 వేల ఓట్ల మెజార్టీ సాధించి తిరుగులేని విజయాన్ని కైవసం చేసుకున్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అడపదడపా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చారు. ఎన్నికల కోలాహలం మొదలైన తర్వాత ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో అసంతృప్తిగా ఉన్న వైసిపి నాయకులను టిడిపిలో చేర్చుకోవడంలో పుట్టా సఫలమయ్యారు. మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా 1,79,785 ఓట్లు పోలుకాగా, పుట్టా సుధాకర్ యాదవ్ 94,428 ఓట్లు పొందారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డికి 74,519 ఓట్లు వచ్చాయి. 20,629 ఓట్ల మెజార్టీతో రఘురామిరెడ్డిపై పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించారు. మైదుకూరు మున్సిపాలిటీ మండల ప్రాంతంలో ఏకంగా 1,298 ఓట్ల మెజార్టీ పుట్టా పొందగలిగారు. దువ్వూరులో 3,047, ఖాజీపేటలో 465, బ్రహ్మంగారిమఠం మండలంలో 3,499 ఓట్ల మెజార్టీ సాధించారు. చాపాడు మండలంలో కేవలం 84 ఓట్లు వైసిపికి మెజార్టీ వచ్చాయి. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి చివరి వరకు పుట్టా ఆధిక్యత ప్రదర్శించారు. 269 పోలింగ్ కేంద్రాలకుగానూ 20 రౌండ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి రౌండ్‌లోనుపుట్టా సుధాకర్ యాదవ్ ఆధిక్యత కొనసాగించారు. దశాబ్దకాలంగా గెలుపు కోసం ఎదురుచూసిన టిడిపి కార్యకర్తల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.

ఏమి కొనేలా లేదు.. తినేలా లేదు..!

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మార్కెట్‌కు వెళితే ఎలా ఘాటు ఉంటుందో అంతే ఘాటుగా కూరగాయల రేట్లు, చికెన్ షాపులో చికెన్ ధర కొండమీద ఉన్నాయి. ఎండలు మండుతున్నట్లే మార్కెట్‌లో కూరగాయలు, చికెన్ షాప్‌లో చికెన్ రేటు, అంగట్లో నిత్యావసర ధరలు కాక పుట్టిస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు సాధారణ స్థితిలో ఉన్న కూరగాయల ధరలు గత వారం పది రోజుల నుంచి అమాంతం పెరిగిపోయాయి. ప్రస్తుతం జమ్మలమడుగు మార్కెట్లో టమోటా రూ.50, పచ్చిమిర్చి రూ.90, చిక్కుడు, కాకరకాయలు, బీన్స్, క్యారెట్ వంటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే సమయంలో నిత్యావసర సరుకులు కూడా కిరాణా షాపుల్లో భారీగా పెరిగిపోవడంతో సామాన్యుడు కూరగాయలు, సరుకులు కొనలేకపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. వాటి స్థానంలో చికెన్, మటన్ కొందామని వెళితే అవి కూడా అందనంత ఎత్తులో ఉన్నాయని అంటున్నారు. చికెన్ కిలో రూ.280 ఉంది. మటన్ అయితే సామాన్యులకు అందని ద్రాక్షలా ఉంది. కిలో మటన్ ధర రూ.750 ఉంది. ఆకుకూరలు వేసవిలో ఎండ తీవ్రతకు పంట రాకపోవడంతో వాటి ధరలు అమాంతం పెరిగాయి. కొత్తిమీర కట్ట రూ.70, గోంగూర కట్ట రూ.10, మెంతి కూర రూ.30 నుంచి రూ.50, అల్లం ఇలా ప్రతీది అధిక రేట్లు పలుకుతున్నాయి. కొత్త ప్రభుత్వంలోనైనా నిత్యావసర సరుకుల ధరలు సామాన, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.



మార్కెట్లో ఉన్న కూరగాయలు



అరవ శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు

జనసేన అభ్యర్థి శ్రీధర్ విజయం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ 11,101 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, కుటుంబ సభ్యులు అరవ శ్రీధర్ గెలుపుకు శాయశక్తులకు కృషి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా మొదటి రౌండు నుంచి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ఆధిపత్యాన్ని సాధించారు. చిట్వేల్, కోడూరు, ఓబులవారిపల్లె మండలాల్లో అరవ శ్రీధర్ స్పష్టమైన మెజార్టీ సాధించారు. నియోజకవర్గంలో మొత్తం1,52,366 ఓట్లకు గాను అరవ శ్రీధర్‌కు 78,594 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులకు 67,493 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోసాల దేవి 2132 ఓట్లు సాధించారు. వైసిపి అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు పై జనసేన అభ్యర్థి శ్రీధర్ 11,101 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పుల్లంపేట మండలం ఓట్ల లెక్కింపు కాగానే ఓట్ల లెక్కింపు జరుగుతున్న సమయంలోనే వైసిపి అభ్యర్థి కొరముట్ల కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్ళిపోయారు.

మదనపల్లె జిల్లా వాదం గెలిచింది

ప్రజాశక్తి-మదనపల్లి



శివప్రసాద్

మదనపల్లెను జిల్లా చేయకుండా, తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకోసం జిల్లా కేంద్రాన్ని రాయచోటికి తరలించుకు పోయిన ద్రోహం లకు గుణపాఠం చెప్పేవిధంగా మదనపల్లె జిల్లా వాదం గెలిచిందని, మదనపల్లె జిల్లా కల త్వరలోనే సాకారం కాబోతోందని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. మదనపల్లెజిల్లా కోసం 633 రోజులు అవిశ్రాంతంగా ఉద్యమం చేశామని, జిల్లా కలెక్టర్ కు 2826 వినతులు ఇచ్చామని అన్నారు. సోషల్ మీడియా వేదికగా లక్షలాది మంది మదనపల్లె జిల్లా ఆకాంక్షను తెలియజేశారు. అవేవి పట్టించుకోకుండా మదనపల్లె ప్రజల జిల్లా ఆకాంక్షను నిర్లక్ష్యం చేశారని, కనీసం వినతిపత్రాలు కూడా తీసుకోకుండా అవమానించారని అన్నారు. అనేక కేసులు పెట్టి వేధించారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యేగా ఉన్న షాజహాన్‌బాషా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని, ఉద్యమానికి అండగా నిలిచారని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ పలుమార్లు మదనపల్లె జిల్లా ఉద్యమం పట్ల సానుకూలంగా స్పందించారని, తాము అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని బహిరంగ ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. ఆ కృతజ్ఞతతోనే మదనపల్లె జిల్లాను కోరుకొనే వారంతా షాజహాన్ బాషాకు ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. షాజహాన్ బాషా గెలుపు పట్ల మదనపల్లె జిల్లా సాధన సమితి తరపున హర్షం ప్రకటించి, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కలకడ

ఎన్ఎంఎంఎస్‌కు 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మలంషావలి తెలిపారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్షలలో కలకడ ఆదర్శ పాఠశాలకు చెందిన 15 మంది పరీక్ష రాయగా 8 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. అందులో ద్వైకిరెడ్డి , సనా సామ్య , మహీధర్ సాయి, ఆరిపుల్ల అనే విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారు. ఎంపిక అయిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల కాలం పాటు సంవత్సరానికి రూ.12వేలు చొప్పున స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీరి ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రిన్సిపల్ మలంషావలి ఉపాధ్యాయ బృందం ను అభి నందించారు.

ఓటర్ల రుణం తీర్చుకుంటా : 'నల్లారి'



మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా తనను మంచి మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ఓటర్ల రుణం తీర్చుకుంటానని నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రమైన రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తన సమీప ప్రత్యర్థి వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిపై 25,081 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థికి 1,05,582 ఓట్లు పోలయ్యాయి. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి 80,501 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే బాలిరెడ్డి సోమశేఖరరెడ్డికి 3,403 ఓట్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఎంసి వెంకటరమణకు 498 ఓట్లు, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. ఆంకలేశ్వరికి 232 ఓట్లు, జై మహాభారత్ పార్టీ అభ్యర్థి ఎం విజయకుమార్ కు 961 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన ఆసాది వెంకటాద్రి కి 97 ఓట్లు, పి. రామకృష్ణారెడ్డికి 329 ఓట్లు, వి మంజునాథ్‌కు 125 ఓట్లు, కె. బ్రహ్మయ్య ఆచారికి622 ఓట్లు, వై. మహేష్ రెడ్డికి 174 ఓట్లు, కె. చిన్నరెడ్డెప్ప రెడ్డికి 153 ఓట్లు లభించాయి. టిడిపి అభ్యర్థిగా విజయం సాధించిన నల్లారి కిషన్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తనప విశ్వాసంతో ఓటు వేసి గెలిపించిన కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

మదనపల్లెలో షాజహాన్‌బాషా విజయం

ప్రజాశక్తి-మదనపల్లి

సార్వత్రిక ఎన్నికల సాధారణ ఫలితాల్లో మదనపల్లి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా 95745 ఓట్లు సాధించి 4119 ఓట్ల మెజార్టీతో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పై గెలుపొందారు. నిస్సార్‌అహ్మద్‌కు 91626 ఓట్లు వచ్చాయి. ఐతే షాజహాన్ బాషా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 2009లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. తిరిగి టిడిపిలో చేరి టికెట్ సంపాదించి ఎన్నికల్లో గెలుపొందారు. మదనపల్లిలో టిడిపి శ్రేణులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిడిపి పట్టణాధ్యక్షులు భవాని ప్రసాద్, షాజహాన్‌బాషా కుమారుడు అక్బర్ ఇతర టిడిపి శ్రేణులు, జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ఎన్‌టిఆర్ సర్కిల్లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ నేటితో వైసిపి అరాచక పాలన అంతమొందిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు మంత్రులు పీక్కుతిన్నారన్నారు. ప్రజలు మదనపల్లి జిల్లా ఆకాంక్షను టిడిపి గెలిపించి నెరవేర్చుకోవాలని అన్నారు.



విజేత అనంతరం స్వీట్స్ తినిపిస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో దౌర్జన్యం రౌడీయిజం భూకబ్జాలు ఇసుక మాఫియా నేరగాళ్ళ సంఘవిద్రోహ శక్తులు అందరూ టిడిపి గెలుపుతో పలాయనం చిత్తగించారన్నారు. పట్టణమంతా టిడిపి, జనసేన టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకొని పెద్ద ఎత్తున ఉత్సవాల నిర్వహించారు.

గెలుపోటములు సహజమే : 'గడికోట'



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

గెలుపోటములు సహజమేనని, పార్టీని నమ్ముకొని చివరి వరకు కష్టపడిన నాయకులకు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్న రాయచోటి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం రాష్ట్రం, ప్రాంతం అభివృద్ధిపైన ప్రజలు ఇచ్చిన తీర్పును దృష్టిపెట్టి అభివృద్ధిని కొనసాగించే దిశగా పని చేయాలని అన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజల సేవాకే అంకితం అవుతామని అన్నారు. దాదాపు 90 వేలకు పైగా ఓట్లు వేసిన రాయచోటి ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. రాయచోటినీ అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకుని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. గెలిచిన టిడిపి నాయకులు కూడా రాయచోటి అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో పేదవారు కోసం పనిచేస్తామని అన్నారు.

ఇది ప్రజా విజయం : 'మండిపల్లి'

ప్రజాశక్తి-రాయచోటి

వైసిపి పార్టీకి కంచుకోటగా ఉన్న రాయచోటిని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆ కోటను బద్దలు కొట్టారు. మంగళ వారం సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా మొదట రౌండ్ నుంచి దాదాపు సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, రాంప్రసాద్ రెడ్డికి స్వల్ప మెజార్టీతోని వచ్చారు. నియోజకవర్గ మొత్తం 1,96800 ఓట్ల గాను వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డికి 92,481 టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి 93,836, కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అల్లాబకాష్ కు 5,900 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ తో కూడా కలిపి 2495 మెజార్టీతో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలుపొందారు. రాయచోటిలో టిడిపి గెలుపొందడం ఇది ప్రజా విజయమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సార్వత్ర ఎన్నికల కౌంటింగ్ లో గెలుపొందిన సందర్భంగా ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ తనకు టికెట్ కేటాయించి 84 రోజులలో వైసిపి పార్టీ కంచుకోటగా ఉన్న రాయచోటి నీ బద్దలు కొట్టి టిడిపి విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తెలుగుదేశం ఎమ్మెల్యే గా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంపై నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, సంబ రాలు చేసుకున్నారు. టపాసులు పేల్చుతూ, స్వీట్లు పంచి పెట్టుకున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గెలుపు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె



మండల కేంద్రంలోని తంబళ్లపల్లి నియోజకవర్గం శాసన సభ్యులుగా పెద్దిరెడ్డి ద్వార కనాథ్‌రెడ్డి రెండవ సారిగెలుపొందారు. సార్వత్రిక ఎన్నికల ఓటు లెక్కింపులో భాగంగా 10,483 ఓట్ల మెజార్టీ పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి విజయం సాధించారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-కడప

నగరం మంగళవీధిలో వెంకటేష్ (50) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మేము సైతం సేవా సంస్థ ఆధ్వ ర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కు అంత్యక్రియలు చేయుటకు బంధువులు ఎవరూ లేకపోవడంతో గ్రామం లోని ప్రజలు ఆయన భార్య లక్ష్మీదేవి విజ్ఞప్తి మేరకు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో మేముసైతం సేవాసంస్థ సభ్యులు, అయ్యవారయ్య, రామ రాజు, గురవయ్య, రామలోకం, సురేష్, నరసింహ, పుల్లయ్య, సభ్యులు పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వమైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

గత ప్రభుత్వం ఉద్యోగులను, ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేసినందుకు తగిన మూల్యం చెల్లించుకుందని, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వమైనా విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు కోరారు. మంగళవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరంతరం ఉపాధ్యాయులను, ఉద్యోగులను వేధించడమే పనిగా పెట్టుకుని పని చేసిందన్నారు. ఉపాధ్యాయుల పట్ల చులకన భావం ప్రదర్శించడం, అధికారులు మానసికంగా ఉద్యోగులను వేధించారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధించినందుకే ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏర్పడబోయే నూతన ప్రభుత్వం ప్రభుత్వ ప్రాథమిక విద్యను చిన్నాభిన్నం చేసిన జీవో 117ను రద్దుచేసి ఒకటి నుంచి ఐదు వరకు ప్రాథమిక విద్య కొనసాగేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ప్రభుత్వంలో భాగంగా భావించలేదని, ఉద్యోగులు వేరని ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకూడదని నిర్బంధాలను ప్రయోగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించామని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వమైన విద్యారంగంలో తీసుకునే నిర్ణ యాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధా వులు, ఎమ్మెల్సీలతో చర్చించిన తర్వాతనే అమలు చేయాలని కోరారు. ప్రాథమిక విద్య ఒకటి నుంచి ఐదు తరగతులలో తెలుగు మీడియంలో కొనసాగించాలని కోరారు. గత ప్రభుత్వం ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూడు నుంచి ఐదు తరగతులను సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన మూడు, నాలుగు, ఐదు తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలో కలపాలని తెలిపారు. విద్యారంగ, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, సిపిఎస్ రద్దు కోసం చేసిన ఉద్యమాలను ప్రభుత్వం నిరంకుశంగా అణచివేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, మురళీకృష్ణ, చంద్ర ఓబుల్‌రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ పాల్గొన్నారు.